నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
11 డిసెంబర్ 2024
పేజీలు 8

**కాప్ 16**

యూఎన్‌సీసీడీ కాప్-16 సదస్సు సౌదీ అరేబియాలోని రియాద్‌లో నిర్వహిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మూడు అంశాల పరిష్కారం దిశగా ఆలోచిస్తున్నారు. కరవు ఎదుర్కోవడానికి భాగస్వామ్యం నిర్మించడం, కరవు పరిస్థితుల పరిశీలన, అలాగే కరవు పరిస్థితులకు సంబంధించి ప్రపంచ అట్లాస్‌ను రూపొందించడం లక్ష్యం.

# వారెంటెడ్ వృద్ధి రేటు ఏ నమూనాకు సంబంధించినది?




**1. కింది వాటిలో సరైన జత?**
ఎ. రెవెన్యూ బడ్జెట్- ఇది ప్రభుత్వ ఆదాయ రసీదులు (పన్ను, ఇతర రాబడులు), ఇ- రాబడుల నుంచి వచ్చిన ఖర్చులు
బి. భారత ప్రభుత్వం రూపొందించే వార్షిక బడ్జెట్- ఇది ప్రభుత్వ ఆర్థిక విధానంలో ఒక భాగం
సి. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్- కార్పొరేట్ బాండ్ల నుంచి పొందిన డివిడెండ్‌లపై విధించే పన్ను
1) ఎ, బి 2) ఎ, సి 3) బి, సి 4) సి

**2. కింది వాటిలో సరికానిది ఏది?**
ఎ. కానన్ ఆఫ్ ఈక్విటీని ఆడమ్ స్మిత్ అందించారు
బి. ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (FRBM) చట్టం 2003లో ఆమోదించబడింది
సి. దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుంది
1) అన్నీ సరైనవే 2) ఎ
3) బి 4) సి

**3. కింది వాటిని జతపర్చండి?**
ఎ. ఆర్థిక విధానం — 1. భారతదేశ వస్తుసేవల పన్ను లేదా జీఎస్‌టీ పన్ను
బి. కార్పొరేట్ పన్ను — 2. భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని అందిస్తుంది
సి. ఆర్థిక మంత్రి — 3. ప్రభుత్వ వ్యయం, పన్ను విధానాల నిర్ణయాలకు అనుగుణంగా ఉంటుంది
1) ఎ-1, బి-2, సి-3 2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-1, బి-3, సి-2 4) ఎ-2, బి-3, సి-1

**4. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ (చెల్లింపుల నిల్వ) ఖాతా అంశాలు?**
1) క్యాపిటల్ అకౌంట్
2) కరెంట్ ఖాతా
3) రెండూ క్యాపిటల్ అకౌంట్, కరెంట్ ఖాతా
4) వేతనాలు, అద్దెలు

**5. సరైన ప్రకటనలను గుర్తించండి?**
ఎ. ఇది పీఎస్‌యూల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది
బి. ఇది ఎఫ్‌డీఐల ప్రవాహానికి బలమైన ప్రోత్సాహాన్ని అందించగలదు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**6. కింది వాటిలో ఏది/ఏవి సత్యం?**
ఎ. హెక్స్చర్-ఓహ్లిన్ సిద్ధాంతం ప్రకారం క్యాపిటల్ ఇంటెన్సివ్ దేశాలు క్యాపిటల్ ఇంటెన్సివ్ ఉత్పత్తులను ఎగుమతి చేయాలి
బి. స్పెషలైజేషన్, వాణిజ్యం ద్వారా వినియోగదారులు సాధారణంగా మెరుగవుతారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**7. కింది ప్రకటనల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. ఉత్పాదక, అనుత్పాదక ఆస్తుల నుంచి సంపద పన్ను వసూలు చేస్తారు
బి. ఎస్టేట్ డ్యూటీ అనేది పెద్ద ఎస్టేట్‌ల ఒక రకమైన వారసత్వ పన్ను
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**8. రోస్టో సంప్రదాయ నాగరికతలో అభివృద్ధి దశలను దశలవారీగా అమర్చండి?**
ఎ. సంప్రదాయ సమాజం (Traditional Society)
బి. ప్లవన దశకు ముందున్న పరిస్థితులు (Pre Take off Stage)
సి. ప్లవన దశ (Take off Stage)
డి. పరిపక్వ దశకు గమనం (Drive Maturity)
ఇ. అధిక వినియోగ దశ (Age of Mass Consumption)
1) ఎ, బి, సి, డి, ఇ 2) ఎ, బి, డి, ఇ, సి
3) ఎ, సి, బి, డి, ఇ 4) ఇ, డి, సి, బి, ఎ

**9. షుంపీటర్ తన ఆర్థిక వృద్ధి సిద్ధాంతంలో కింది అంశాల్లో దేన్ని నొక్కి చెప్పారు?**
1) ఆవిష్కరణలు 2) లైసెజ్-ఫైర్
3) జనాభా పెరుగుదల
4) మిగులు విలువ

**10. ఉత్తరాన జమ్మూ కశ్మీర్ నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు వెళ్లే దేశంలోని పొడవైన జాతీయ రహదారి?**
1) ఎన్‌హెచ్ 4 2) ఎన్‌హెచ్ 44
3) ఎన్‌హెచ్ 10 4) ఎన్‌హెచ్ 5

**11. కోనేరు రంగారావు కమిటీ ఆంధ్రప్రదేశ్‌లో భూమికి సంబంధించిన అంశాలను పరిశీలించింది. కమిటీ ప్రధానంగా దృష్టి సారించని విషయం ఏది?**
1) అసైన్ భూముల విషయం
2) భూ హక్కుల నిర్ధారణ
3) కౌలు నియంత్రణ, భూ రికార్డులు
4) కార్పొరేట్ వ్యవసాయం

**12. వారెంటెడ్ వృద్ధి రేటు ఏ నమూనాకు సంబంధించినది?**
1) నవ్య సంప్రదాయ వృద్ధి నమూనా
2) హరడ్-డోమర్ వృద్ధి నమూనా
3) ఎండోజినస్ వృద్ధి నమూనా
4) రికార్డో వృద్ధి నమూనా

**13. అభివృద్ధి స్థాయితో పాటు ఆదాయ అసమానత పెరుగుతుంది, తర్వాత తగ్గుతుంది అనే భావనను ప్రతిబింబించేది?**
1) కుజునెట్స్ వక్రరేఖ
2) మస్‌గ్రేవ్ వక్రరేఖ
3) క్రూగ్‌మన్ వక్రరేఖ
4) రోస్టో వక్రరేఖ

**14. రోస్టో వృద్ధి సిద్ధాంతంలోని దశల సంఖ్య?**
1) 10 2) 7 3) 5 4) 6

**15. సంవత్సరంలో ఒక యూనిట్ ఉత్పత్తిని పెంచడానికి కావాల్సిన మూలధన మొత్తాన్ని తెలిపేది?**
1) మూలధన-శ్రామిక నిష్పత్తి
2) మూలధన-పెట్టుబడి నిష్పత్తి
3) మూలధన-ఆదాయ నిష్పత్తి
4) మూలధన-ఉత్పత్తి నిష్పత్తి

**16. విదేశీ దిగుమతులను దేశీయ ఉత్పత్తిలో భర్తీ చేయాలని సూచించే వర్తక, ఆర్థిక విధానం?**
1) దిగుమతి ప్రత్యామ్నాయ పారిశ్రామికీకరణ
2) విదేశీ విధానం
3) దిగుమతి వ్యూహం
4) దేశీయ వ్యూహం

**17. కింది పరిశ్రమల్లో దేనికి తప్పనిసరి లైసెన్సింగ్ నుంచి మినహాయింపు ఇవ్వలేదు?**
1) సిగరెట్ 2) గాజు
3) కాగితం 4) పైవన్నీ

**18. దేశంలో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ప్రధాన విధి?**
1) విదేశీ పెట్టుబడిని పెంపొందించి ఎగుమతుల కోసం ఏ సమస్యలు లేని వాతావరణాన్ని కల్పించడం
2) విదేశీ మూలధన తరలింపును ప్రోత్సహించి ఏ సమస్యలు లేని దిగుమతి వాతావరణాన్ని కల్పించడం
3) అంకుర సంస్థలను ఐదేండ్ల పాటు ప్రోత్సహించడం
4) గ్రామీణ యువతకు ఉద్యోగిత, గ్రామీణ నవకల్పనలను ప్రోత్సహించడం

**19. 2011-12 సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తి దారిద్ర్య రేఖ నెలకు ఎంతగా నిర్ణయించారు?**
1) రూ.412 2) రూ.816
3) రూ.1236 4) రూ.1648

**20. పేదరిక నిరోధక పథకం ప్రారంభించిన సంవత్సరం కింది వాటిలో సరైనది?**
ఎ. గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం (REGP)- 1985
బి. స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (SGSY)- 1999
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**21. ఉత్పత్తిని విక్రయించడం, ఉత్పత్తి కారకాలు మార్కెట్లో అమ్మడం, వస్తువులు, ఉత్పత్తి కారకాల స్వేచ్ఛ గమనం కలిగిన ఆర్థిక వ్యవస్థ?**
1) మార్కెట్ ఆర్థిక వ్యవస్థ
2) నియమిత ఆర్థిక వ్యవస్థ
3) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
4) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

**22. దేశంలో నిరుద్యోగం గురించి సరైనది?**
ఎ. దేశం ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగ రేటును కలిగి ఉంది
బి. దేశంలో నిరుద్యోగానికి ప్రధాన కారణం శ్రామిక శక్తిలో విద్య, నైపుణ్యాభివృద్ధి లేకపోవడం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**23. యూఎన్‌డీపీ, ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ అభివృద్ధి చేసిన గ్లోబల్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (MPI బహుపార్శ్వ పేదరిక సూచీ) వివిధ లేమిలను పరిగణనలోకి తీసుకుని పేదరికాన్ని లెక్కిస్తుంది. కింది వాటిలో ఈ సూచీలోకి రానిది?**
1) అనారోగ్య/ ఆరోగ్య లోపం
2) వ్యక్తిగత స్వేచ్ఛ, ఎంపిక
3) విద్యా లోపం
4) అల్ప జీవన ప్రమాణ స్థాయి

**24. కింది రాష్ట్రాల్లో 2001-11 జనాభా గణాంకాల కాలంలో వారి దశాబ్ద జనాభా వృద్ధి రేట్ల ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. అరుణాచల్ ప్రదేశ్ బి. బీహార్
సి. మేఘాలయ డి. ఉత్తరప్రదేశ్
1) డి, బి, ఎ, సి 2) బి, డి, సి, ఎ
3) ఎ, డి, సి, బి 4) సి, ఎ, బి, డి

**25. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలను అత్యధిక శాతం పట్టణ జనాభా నుంచి అత్యల్ప శాతం పట్టణ జనాభా గల క్రమంలో అమర్చండి?**
ఎ. రాజస్థాన్ బి. మణిపూర్
సి. పశ్చిమ బెంగాల్ డి. మహారాష్ట్ర
1) డి, ఎ, బి, సి 2) డి, ఎ, సి, బి
3) డి, సి, ఎ, బి 4) డి, సి, బి, ఎ

**26. 2011 జనాభా గణన ఆధారంగా తెలంగాణలోని జిల్లాలను వాటి లింగ నిష్పత్తితో జతపర్చండి?**
ఎ. నిజామాబాద్ — 1. 989
బి. ఆదిలాబాద్ — 2. 993
సి. ఖమ్మం — 3. 1044
డి. కరీంనగర్ — 4. 1005
1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-1, బి-4, సి-3, డి-2
4) ఎ-3, బి-1, సి-4, డి-2

**27. ఏడో పంచవర్ష ప్రణాళిక నుంచి వనరుల కేటాయింపులో గణనీయమైన శాతం ఏ రంగానికి ప్రాధాన్యం లభించింది?**
1) విద్యుత్
2) వ్యవసాయం, అనుబంధం
3) పరిశ్రమ, ఖనిజాలు
4) గ్రామ, చిన్న తరహా పరిశ్రమలు

**28. పంచవర్ష ప్రణాళికల ప్రధాన దృష్టి గల ప్రాంతాలు, వాటి అమలు క్రమాన్ని కాలక్రమానుసారం అమర్చండి?**
ఎ. స్వావలంబన, స్వయం సమృద్ధి భారతదేశం
బి. శరణార్థుల పునరావాసం
సి. పారిశ్రామికీకరణ
డి. గరీబీ హఠావో/పేదరిక నిర్మూలన
1) ఎ, డి, సి, బి 2) డి, ఎ, సి, బి
3) బి, సి, ఎ, డి 4) ఎ, సి, డి, బి

**29. ముందు ప్రణాళికల కంటే భిన్నంగా ఎనిమిదో ప్రణాళికలో కల్పించిన మార్పు?**
1) అవస్థాపక రంగంలో ప్రభుత్వ పెట్టుబడి కేంద్రీకరించడం
2) ఎగుమతులను ప్రోత్సహించడానికి వ్యవసాయ రంగంలో ఎక్కువ పెట్టుబడి
3) హెచ్చు స్థాయి రుగ్మత గల పరిశ్రమల్లో ఎక్కువ పెట్టుబడి
4) ప్రభుత్వ రంగ పరివ్యయం గణనీయంగా తగ్గించడం

**30. సరికాని ప్రకటనలను గుర్తించండి?**
ఎ. ప్రభుత్వ బడ్జెట్ లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి- 1) వనరుల కేటాయింపు పెంచడం 2) ఆదాయ అసమానతలను తగ్గించడం 3) ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడం
బి. రెవెన్యూ వసూళ్లు అనేవి అప్పులు లేదా ఆస్తులపై ప్రభావం చూపేవి
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**31. కింది స్టేట్‌మెంట్లలో సరైనది?**
ఎ. సరళీకృత ఆర్థిక విధానంలో MRTP చట్టం తన ప్రాధాన్యాన్ని కోల్పోవడంతో రాఘవన్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం MRTP చట్టాన్ని 2002లో రద్దు చేసింది
బి. రాఘవన్ కమిటీ సూచన మేరకు MRTP చట్టం స్థానంలో 2002లో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (CCI)ను ప్రవేశ పెట్టారు
1) ఎ 2) బి 3) ఏదీకాదు 4) ఎ, బి

**32. కింది వాటిలో క్యోటో ప్రొటోకాల్ దేనికి సంబంధించింది?**
1) ఓజోన్ క్షీణత పదార్థాల ఉద్గారాలను నియంత్రించడం
2) గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను తగ్గించడం
3) సహజ వనరులు, వారసత్వాన్ని పరిరక్షించడం
4) సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం

**33. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఏ వయోవర్గంలోని వ్యక్తులకు అందుబాటులో ఉంది?**
1) 18 నుంచి 40 2) 18 నుంచి 50
3) 18 నుంచి 60 4) 18 నుంచి 70

**34. సుస్థిరత అభివృద్ధి కోసం 2030 ఎజెండాలోని లక్ష్యాల్లో ఏది సమగ్రమైన, సమానమైన, నాణ్యమైన విద్య, అందరికీ జీవితకాల అభ్యాస అవకాశాలను ప్రోత్సహిస్తుంది?**
1) లక్ష్యం-3 2) లక్ష్యం-4
3) లక్ష్యం-5 4) లక్ష్యం-6

**35. కింది వాటిలో పెట్రోల్ లేదా డీజిల్ కంటే సీఎన్‌జీ ప్రయోజనం ఏది?**
ఎ. సీఎన్‌జీని అందించడానికి పైప్‌లైన్‌లను వేయడం
బి. సీఎన్‌జీని పెట్రోల్ లేదా డీజిల్ లాగా సిఫన్ ద్వారా తీసివేయడం సాధ్యం కాదు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**36. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలను అసంపూర్తిగా కాల్చడం ద్వారా ఏది ఉత్పత్తి అవుతుంది?**
1) హైడ్రోజన్ పెరాక్సైడ్
2) కార్బన్ మోనాక్సైడ్
3) సల్ఫర్ డై ఆక్సైడ్
4) క్లోరో ఫ్లోరో కార్బన్

**37. కింది వాటిలో నీటి కాలుష్యం అనే పదాన్ని దేన్ని కవర్ చేయడానికి ఉపయోగిస్తారు?**
ఎ. నీటి వనరులకు అవాంఛనీయ పదార్థాల చేరిక
బి. నీటి వనరుల నుంచి కావాల్సిన పదార్థాల తొలగింపు
సి. నీటి వనరుల ఉష్ణోగ్రతలో మార్పు
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

## సమాధానాలు

1-1, 2-1, 3-2, 4-3, 5-3, 6-3, 7-2, 8-1, 9-1, 10-2, 11-4, 12-2, 13-1, 14-3, 15-4, 16-1, 17-1, 18-1, 19-2, 20-2, 21-1, 22-2, 23-2, 24-4, 25-4, 26-4, 27-1, 28-3, 29-4, 30-1, 31-4, 32-2, 33-2, 34-2, 35-2, 36-2, 37-4.

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

